ఆత్మకూరు(ఎం) కోరటికల్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చుంచు నర్సింహ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

పలు కుటుంబాలకు గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శ

ఆత్మకూరు(ఎం), మే 17 : మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి శనివారం పరామర్శించి, మృతి చెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చుంచు నరసింహ, మండల కేంద్రానికి చెందిన గట్టు భిక్షపతి, మజ్జిగ నర్సయ్య, గౌరమ్మ, నరేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణాఉపేందర్‌రెడ్డి తండ్రి కందడి నర్సిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిల్లాల లచ్చిరెడ్డి అనారోగ్యానికి గురికాగా వారిని కూడా పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ దశరథగౌడ్, సత్తయ్యగౌడ్, అరుణ, సైదులు, ఆంజనేయులు గుప్తా, ఏలేందర్, వెంకన్న, అహ్మద్, శ్రీను, సతీశ్, మత్స్యగిరి పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

మోటకొండూర్, మే 17 : తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఉద్యమ కళాకారుడు గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గీత కార్మికులు గుర్తింపు కార్డులు పొందాలి : విజయ్

గీతకార్మికులకు తాటిచెట్టు పరీక్ష నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఆలేరురూరల్, మే 17 : కల్లుగీత కార్మికులు విధిగా ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డులు పొందాలని ఎక్సైజ్ ఎస్ఐలు విజయ్, నిరోష సూచించారు. మండలంలోని కొలనుపాక తాటి వనంలో గుర్తింపుకార్డులు జారికి సంబంధించి శనివారం నిర్వహించిన తాటి చెట్టు ఎక్కే పరీక్షను వారు పర్యవేక్షించారు. పరీక్ష అనంతరం గుర్తింపుకార్డుల కోసం అర్హులను ఎంపిక చేసి జారీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు మాసపేట రాజుగౌడ్, నాయకులు దూడల రమేశ్, నమిలె రాజయ్య, బైరి రమేశ్, కొటగిరి కృష్ణ, మిట్టపల్లి పాండు, దూడల సాగర్, మిట్టపల్లి భాస్కర్ తదితరులున్నారు.

'బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి'

కూరెళ్లలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం), మే 17 : బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండలంలోని కూరెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు మిర్యాల దామోదర్, కట్ట రమేశ్ కోరారు. జయశంకర్‌సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కూరెళ్లల్లో ఉపాధిహామీ కూలీల పని ప్రదేశానికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ గడ్డం అశోక్, రామానుజమ్మ, రాజయ్య పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం : ఆర్డీఓ కృష్ణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

తుర్కపల్లి, మే17 : గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారాన్ని అందిస్తుందని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో శనివారం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోనున్న గ్రామస్తులు, రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం 1.41 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించనున్నదని, గ్రామంలో మొత్తం 2వేల మంది రైతుల దగ్గర వెయ్యి ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. రైతులు మాట్లాడుతూ.. తామంతా భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం ఎకరాకు రూ.40లక్షలు పరిహారం అందించడంతో పాటు ఇంటికో ఉద్యోగం కల్పించాలని కోరారు. సమావేశంలో తాసీల్దార్ దేశ్యా, ఇరిగేషన్‌శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

HO: బెంగళూర్, RO: హైదరాబాద్ నార్త్, బ్రాంచి ఆఫీస్: ప్యాట్నీ సెంటర్ (13018), హైదరాబాద్,
చిరునామా: ఇం.నెం.8-1-384, 385 & 468, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు.

రుణగ్రహీత పేరు: మెసర్స్ అప్పర్ ఫ్యాబ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.44, TIF MSME గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్, దండు మల్కాపూర్, చౌటుప్పల్ మండలం, యాదాద్రి, భువనగిరి జిల్లా, తెలంగాణ-508252. మరియు ప్లాట్ నెం.2/ఎ, TSIIC, ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్-III, ఐడిఎ, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500051. **డైరెక్టర్-1: శ్రీమతి బదిస అనసూయ భర్త బదిస వెంకట్ రావు,** ఇం.నెం.3-109/53/3, లెఫ్ట్ లేన్ నెం.-3, సాయిబాబా టింపుల్ సమీపాన, మాతా అరవింద కాలనీ, చెంగిచెర్ల పోస్ట్, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ-500092 మరియు ఇంటి నం. 24-113-16A, లక్ష్మీనారాయణ కాలనీ, ఉప్పల్ ఘట్‌కేసర్, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500039. **డైరెక్టర్-2: శ్రీమతి బదిస రమాదేవీ భర్త బి.శ్రీనివాస రావు,** ఇం.నెం.24-113-16/ఎ, లక్ష్మీనారాయణ కాలనీ, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా,తెలంగాణ-500039 మరియు 3-109/53/3, లెఫ్ట్ లేన్ నెం.-3, సాయిబాబా టింపుల్ సమీపాన, మాతా అరవింద కాలనీ, చెంగిచెర్ల పోస్ట్, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ-500092. **కార్పొరేట్ గ్యారంటార్: మెసర్స్ అప్పర్ ఇంజినీరింగ్ వర్క్స్,** ఇం.నెం.24-113-16/ఎ, లక్ష్మీనారాయణ కాలనీ, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా,తెలంగాణ-500039. **శ్రీ బదిస వెంకట్ రావు తండ్రి బి.వెంకటేశ్వర్లు,** ఇం.నెం.3-109/53/3, లెఫ్ట్ లేన్ నెం.-3, సాయిబాబా టింపుల్ సమీపాన, మాతా అరవింద కాలనీ, చెంగిచెర్ల పోస్ట్, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ-500092. **గ్యారంటార్: శ్రీ బదిస శ్రీనివాస రావు తండ్రి బి.వెంకటేశ్వర్లు,** ఇం.నెం.3-109/53/3, లెఫ్ట్ లేన్ నెం-3, సాయిబాబా టింపుల్ సమీపాన, మాతా అరవింద కాలనీ, చెంగిచెర్ల పోస్ట్, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ-500092.

నిరర్థక ఆస్తి (NPA) తేది: 28-04-2025

బకాయి మొత్తం: రూ.2,27,52,222.01 (రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల యాభై రెండు వేల రెండు వందల ఇరవై రెండు రూపాయల ఒక్క పైసా మాత్రమే) ప్లస్ దానిపై భవిష్యత్ వడ్డీ రేట్‌తో సహా చివరిగా లెక్కించినప్పటి నుండి వడ్డీ. డిమాండ్ నోటీస్ తేది: 13.05.2025.

సెక్యూరిటీల వివరాలు: 1. సబ్‌రిజిస్ట్రార్ ఉప్పల్ అధికార పరిధిలో, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, టిఎస్, ఉప్పల్ మండలం, GHMC ఉప్పల్ సర్కిల్, లక్ష్మీనారాయణ నగర్ ఉప్పల్ గ్రామం వద్ద గల, 209.00 చ.మీటర్లకు సమానమైన 250.00 చ.గజాలు విస్తీర్ణపు ఏరియా సర్వే నెం.552లో ప్లాట్ నెం.36 పై 2-24-113/16/బి కలిగిన మున్సిపల్‌తో ఇల్లు యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.133, **దక్షిణం:** ప్లాట్ నెం.135, **తూర్పు:** 20'' వెడల్పు రోడ్, **పశ్చిమం:** 24'' వెడల్పు రోడ్,
CERSAI అసెట్ ఐడి: 200059356777, CERSAI సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400058835587, **MODTD నెం.18449/2021, టైటిల్ హోల్డర్ పేరు: మెసర్స్ అప్పర్ ఇంజినీరింగ్ వర్క్స్** ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ బదిస వెంకట రావు, తండ్రి బి.వెంకటేశ్వర్లు.
2. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామంలోని సర్వే నెం.682 (ఎక.15-36 గుంటలు), సర్వే నెం.693 (ఎక.17-26 గుంటలు), సర్వే నెం.694 (ఎక.18-06 గుంటలు), సర్వే నెం.695 (ఎక.14-11 గుంటలు), సర్వే నెం.696 (ఎక.14-32 గుంటలు), సర్వే నెం.697 (ఎక.17-17 గుంటలు), సర్వే నెం.699 (ఎక.19-06 గుంటలు), సర్వే నెం.701 (ఎక.18-01 గుంటలు), సర్వే నెం.702 (ఎక.14-31 గుంటలు), సర్వే నెం.704 (ఎక.3-16 గుంటలు), సర్వే నెం.705 (ఎక.6-37 గుంటలు), సర్వే నెం.706 (ఎక.24-10 గుంటలు), సర్వే నెం.707 (ఎక.24-09 గుంటలు), సర్వే నెం.708 (ఎక.18-00 గుంటలు), సర్వే నెం.709 (ఎక.22-13 గుంటలు), సర్వే నెం.711 (ఎక.19-38 గుంటలు), సర్వే నెం.712 (ఎక.22-11 గుంటలు), సర్వే నెం.713 (ఎక.20-25 గుంటలు), సర్వే నెం.714 (ఎక.16-22 గుంటలు), సర్వే నెం.715 (ఎక.16-13 గుంటలు), సర్వే నెం.716 (ఎక.10-29 గుంటలు) మరియు సర్వే నెం.717 (ఎక.15-17 గుంటలు)లో ఐపి దండు మల్కాపూర్, TIF MSME గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద గల 3016 చ.మీటర్లు (3607.10 చ.గజాలు) విస్తీర్ణం ప్లాట్ నెం.44 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ప్లాట్ నెం.45, **తూర్పు:** 24 మీటర్ల వెడల్పు రోడ్, **పశ్చిమం:** బఫర్ జోన్.
CERSAI అసెట్ ఐడి: 200059351785, CERSAI సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400058830934, MODTD నెం. 183/2025, టైటిల్ హోల్డర్ పేరు: మెసర్స్ అప్పర్ ఫ్యాబ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి బదిస అనసూయ భర్త బదిస వెంకట రావు, శ్రీమతి బదిస రమాదేవి, భర్త బి. శ్రీనివాస్ రావు

మా శాఖ నుండి మీరు పొందిన రుణాలు పైన తెలిపిన మిగిలిన బకాయిలు మరియు వడ్డీ మరియు ఖర్చుల బకాయితో నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద వివరమైన డిమాండ్ నోటీసు ఇంకకుముందే మీకు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో కొరియర్/ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీచేయబడినది, తిరిగి వచ్చినది, అందజేయబడలేదు మరియు బట్వాడా కాలేదు. 60 రోజులలోగా** పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో మీరు విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం రుణగ్రహీతలకు చెందిన సెక్యూరిటీలను స్వాధీనం చేసుకోవడం మా ఉద్దేశ్యం మేము తెలియజేశాము. 1)మరిన్ని మరియు పూర్తి వివరాల కొరకు దిగువ సంతకందారు నుండి కొరియర్/ పోస్టల్ అథారిటీల ద్వారా తిరిగి వచ్చిన మరియు మీకు పంపబడిన ఒరిజినల్ నోటీస్/ కవర్ సేకరించవలసిందిగా, 2) SARFAESI చట్టం క్రింద తదుపరి చర్యను నివారించేందుకు పైన తెలిపిన నోటీస్ తేదీనుండి **60 రోజులలోగా** మిగిలిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసిందిగా మీకు సూచించడమైనది.

తేది: 17-05-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

ధాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వం విఫలం : బీఆర్ఎస్

ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు యాస ఇంద్రారెడ్డి

ఆత్మకూరు(ఎం), మే 17 : ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు యాస ఇంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని, రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, రైతుభరోసా అందిస్తామని వాగ్దానాలు చేసి ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం పోసి నెలరోజులు గడుస్తున్నా ఏ ఒక్క గ్రామం కూడా పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని మండి పడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ కోరె భిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, నాయకులు ఎలిమినేటి నరేందర్, కొరె బీరప్ప, గట్టు శంకర్ పాల్గొన్నారు.

సిరిపురం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : అశోక్‌రెడ్డి

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం వేగవంతంగా పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గన్నీ బ్యాగులు, లారీల కొరతతో ధాన్యం కాంటా వేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంటా చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంబటి మల్లారెడ్డి, బడుగు రమేశ్, సురేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ హనుమంతరావు

ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ, మే 17 : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని పొద్దుటూరు, ఏదుళ్లగూడెంలో శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నాతాళ్లగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో నిల్వ ఉంచొద్దని ఆదేశించారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యం తడువకుండా ముందే రాశులపై టార్పాలిన్లు కప్పి ఉంచుకోవాలని సూచించారు. ప్యాడీ క్లీనర్లతో ధాన్యాన్ని శుభ్రపర్చి నాణ్యతతో ధాన్యాన్ని విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహించొద్దన్నారు. ధాన్యం ఎగుమతి అయిన వెంటనే ట్రాక్ షీట్ కట్ చేసి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు ఉన్నారు.

యువవికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరికలెక్టరేట్, మే 17 : రాజీవ్ యువ వికాస్ పథకం అమలుకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం రాజీవ్ యువ వికాస్ పథకం అమలు తీరుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకం కింద లబ్ధిదారుల నుంచి 39వేల దరఖాస్తులు స్వీకరించామని, జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు మంజూరు ధ్రువ పత్రాలు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేందుకు సంబంధిత యూనిట్లపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో యూనిట్ నెలకొల్పడంలో మార్కెటింగ్ ఆవశ్యకతను గుర్తించాలని, యూనిట్ స్థాపనలో సామగ్రికి, ఏర్పాటుకు అయ్యే ఖర్చును అంచనా వేయాలని ఆదేశించారు. ప్రతి యూనిట్ ఆ ప్రాంతంలో డిమాండ్ కలిగి ఉండటంతో పాటు లబ్ధిదారుడి జీవన ప్రగతి పెంచే విధంగా ఉండాలన్నారు. సమావేశంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్‌సుందర్, బీసీ వెల్ఫేర్ యాదయ్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్, చేనేత జౌళీ శాఖ ఏడీ శ్రీనివాస్‌రావు, ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఫిషరీస్ ఏడీ రాజారాం, వ్యవసాయ శాఖ ఏడీ నీలిమ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామ కృష్ణ, ఇండస్ట్రీస్ ఏడీ విజయ్‌కుమార్‌రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం: రోజారాణి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న సివిల్ సప్లయ్ అధికారి రోజారాణి.

వలిగొండ, మే 17 : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడొద్దని సివిల్ సప్లయ్ అధికారి రోజారాణి అన్నారు. మండలంలోని వెల్వర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె అధికారులతో కలిసి సందర్శించి తూకం వేసిన బస్తాలను లారీలు సమకూర్చి లోడ్ చేయించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 80శాతం డబ్బు ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ఆమె వెంట బాలమణి, సునీల్ రెడ్డి, నగేశ్, సాయి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : తాసీల్దార్ లావణ్య

ఆత్మకూరు(ఎం) : మండలంలోని అన్ని గ్రామాల్లో పీఏసీఎస్ , ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తాసీల్దార్ లావణ్య అన్నారు. మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె తనిఖి చేసి తూకాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ మల్లికార్జున్‌రావు, నిర్వాహకులు ఉన్నారు.

బీసీలకు అవకాశం కల్పించాలి : నర్సయ్య

మోత్కూరు, మే 17: రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకంలో బీసీలకు అవకాశం కల్పించాలని రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు పెంచుతామంటూ చెబుతూనే నామినేటెడ్ పదవుల నియామకంలో పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, నిలిగొండ మత్స్యగిరి, బట్టు రాములు, మస్తాన్ పాల్గొన్నారు.

మహేశ్వర్‌కు కీర్తి రత్న పురస్కారం

భూదాన్‌పోచంపల్లి, మే 17 : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన ప్రముఖ కవి, అధ్యాపకుడు పాండాల మహేశ్వర్‌గౌడ్ విద్యా రంగంలో జాతీయ స్థాయి కీర్తి రత్న పురస్కారానికి ఎంపికైనట్లు గౌతమేశ్వర సాహితీ కళాసంస్థ అధ్యక్షుడు దూడపాక శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గాను ఈ పురస్కారం దక్కినట్లు తెలిపారు. ఉభయ రాష్ట్రాల నుంచి ఎంపికైన వారికి మే 18న జానకి రామయ్య కల్యాణ వేదిక, తమ్మి చెరువు కట్ట, మంథనిలో పురస్కారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన శంకరయ్య

ఆలేరు టౌన్, మే 17 : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి బంధువుల వివాహానికి రావాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. కలిసిన వారిలో కె.యశ్వంత్, వస్పరి రాజకుమార్, కటకం బాలరాజు, అరిగే చంద్రశేఖర్ ఉన్నారు.

జనగాం ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట, మే 17 : జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం ఆయన క్యాంప్ ఆఫీస్‌లో రాజాపేట బీఆర్ఎస్ మండల నాయకులు ఎర్రగోగల జశ్వంత్, బేడిద వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటర్ పూర్తి చేసుకున్న పేద విద్యార్థులకు పల్లా విద్యాసంస్థల్లో రాయితీపై ఉన్నత విద్యనందించాలని కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు మండల నాయకులు పేర్కొన్నారు.

అడ్డగూడూరు మండలం మంగమ్మగూడెం వద్ద పొలంలో చెత్త శుభ్రం చేస్తున్న మహిళా రైతులు

సాగుకు సమాయత్తం

మోత్కూరు, మే 17 : మండలంలో వానకాలం మెట్ట సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. రెండ్రోజులుగా కురిసిన వానలకు భూమి తడువడంతో రైతులు ట్రాక్టర్లతో దున్నుతున్నారు. మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు మండలాల్లోని గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

శనివారం పలు గ్రామాల్లో రైతులు చెల్కల్లో చెత్తను శుభ్రం చేయడం, ట్రాక్టర్లతో దున్నడం చేస్తూ బిజీగా కనిపించారు. మరో వారం రోజుల్లో రోహిణి కార్తె ఆరంభం కానున్న నేపథ్యంలో మొదటి పాదంలో పత్తి, కంది వంటి మెట్ట పంటలను విత్తు కోవడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

మదర్ డెయిరీ మూసివేతకు ప్రభుత్వం కుట్ర

- నార్మాక్స్ డైరెక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు, మే 17 : నల్లగొండ- రంగారెడ్డి జిల్లాల పరిధిలో రైతులకు అండగా ఉన్న మదర్ డెయిరీని మూసి వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డెయిరీ పరిధిలో 40 వేల మంది పాడి రైతులు జీవనోపాధి పొందుతున్నారని, గత మూడు దశాబ్దాల క్రితం రైతులు, ఉద్యోగుల భాగస్వామ్యంతో నార్మాక్స్ సంస్థ ఏర్పడి రైతుల జీవనోపాధికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నార్మాక్స్ ఉత్పత్తులపై కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదాద్రి, వేములవాడ, చెర్వుగట్టు వంటి చారిత్రాత్మక పుణ్యక్షేత్రాలకు మదర్ డెయిరీ నెయ్యి సరఫరా చేస్తుండగా ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నెయ్యి సరఫరాను నిలిపి వేసిందన్నారు. విజయ డెయిరీ చెర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ డెయిరీ నెయ్యి, పాలను సప్లయ్ చేస్తూ మదర్ డెయిరీపై వివక్ష చూపుత